మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

దీపావళి పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలి

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 30 ప్రభాతవార్త: దీపావళి పర్వదినాన్ని జిల్లాలోని ప్రజలందరు ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని, ఈ పండుగ ప్రజల జీవితాల్లో మంచిని తీసుకొని రావడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అకాంక్షించారు.గురువారం దీపావళిపర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజలతో పాటు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ చీకటిని పారద్రోలు తూ వెలుగులు తీసుకొచ్చే ఈ పండుగ ప్రతి ఇంట ఆనందాల హరివి ల్లుకు వేధిక కావాలని అభిలషించారు. దీపావళి దివ్యకాంతులు ప్రతి ఒక్కరి జీవితంలోని శాంతి, శ్రేయస్సు, ఆనందాలను అందించాలన్నా రు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని దీపావళి సూచిస్తుందని, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందన్నా రు. అలాగే జిల్లాలోని ప్రజలు టపాసులు కాల్చే సందర్భంలో అవసం ైమైన జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

రైస్ మిల్లర్స్ నిబంధనల ప్రకారం బ్యాంకు గ్యారంటి ఇవ్వాల్సిందే:కలెక్టర్

అధికారులు రైస్ మిల్లర్స్‌తో సమావేశమైన కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబరు 30 ప్రభాతవార్త: రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్‌ను పౌరసరఫరాల కార్పోరేషన్‌కు సమర్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో వరి ధాన్యం కొనుగోలు పై మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు కచ్చితంగా బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించడం జరిగిందని అందులో గతంలో ఎలాంటి బకాయిలు లేని మిల్లర్లు 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ అందించాలన్నారు. మూడవ రకం మిల్లర్లు 100 శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టి లేదా 25 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే నాలుగో రకం మిల్లర్లు డిఫాల్టర్లుగా ఉన్న వారికి ధాన్యం కేటాయించబడదని కలెక్టర్ తెలియజేశారు. రైస్ మిల్లర్లు అసోసియేషన్ అభ్యర్థన మేరకు మిల్లర్లకు అదనపు మిల్లింగ్ చార్జీలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.30 అలాగే సన్న రకానికి రూ.40 చొప్పున అదనపు మిల్లింగ్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిల్లర్లకు కేటాయించగా మిగిలిన ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములలో భద్రపరచడం జరుగుతుందన్నారు. మిల్లర్లు అందరూ వరి ధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మినారాయణ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి, అందరు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

కుల మతాల్లో తేడా లేకుండా అందరూ కలసికట్టుగా

ఐకమత్యంగా ఉండాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట టౌన్,అక్టోబరు 30 ప్రభాతవార్త : గ్రామా ల్లో కులమతాలు తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. ప్రజల పౌరహక్కులపై పోలీసులు, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం ప్రతినెల చివరి తేదీన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్‌డే)ను జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు గ్రామాలను సందర్శించి ప్రతినెల పౌరహక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఒక స్వప్నం ఫలించిన రోజు

- నాడు ఉద్యమానికి ఊపిరి నింపిన పియూ
- ఇప్పుడు విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం : వీసి శ్రీనివాస్
- సీఎంకు అభినందన సభకు వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 30 ప్రభాతవార్త : ఒక స్వప్నం ఫలించిన రోజు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీకి ఇంజనీరింగ్ లా కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించినందుకు పాలమూరు యూనివర్సిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజ రై మాట్లాడారు. పాలమూరు యూనివర్సిటికీ నాకు తల్లి బిడ్డకు ఉన్న పేగు బంధం అని, 2012లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న వేల నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న పాలమూరు యూనివర్సిటీకి నిధులు మంజూరు విషయంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని యూని వర్సిటీకి రప్పించే ప్రయత్నంలో ఇక్కడ ఉన్న విద్యార్థులు, యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి కూలంకషంగా చర్చించి సంవత్సరంలో 364 రోజులు ఉద్యమం చేద్దాం కానీ, ఒక్కరోజు ఉద్యమం ఆపి ముఖ్యమంత్రికి సహకరిస్తే, మన యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసుకొనే అవకాశం ఉంటుందని ఒప్పించి, ముఖ్యమంత్రి సభలో ఎలాంటి అలజడి చేరకుండా చాలా క్రమశిక్షణతో నాటి సభను విజయవంతం చేయడం జరిగింది. ఆ రోజు ఎంతో విలువైన రూ. 18 కోట్లు ముఖ్యమంత్రి విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. పాలమూరు యూనివర్సిటీ ఏ ఒక్కరి కృషి ఫలితమో కాదని, అందరి సమిష్టి కృషి అని, పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధి వెనుక ఒక వ్యక్తి లేడని, ఒక శక్తి ఉందనిఅన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆశీర్వాదం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతో నేడు పాలమూరు యూనివర్సిటీ ఈ స్థాయికి చేరుకుందని ఆయన చెప్పారు. ఈ రోజు ఇంత మంది విద్యార్థులను ఇక్కడికి రప్పించడంలో ఒక మంచి ఉద్దేశం దాగి ఉందని, ఎంత – మిగతా4లో..

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

ఆనందాల హేలీ.. దీపావళి..

- వెలుగు జిలుగుల కాంతులు..
- తారా జువ్వల సవ్వడులు..
- టపాసుల మోతలు.. క్రాకర్ల చప్పుళ్లు..
- రావణ,నరకారసుర వధతో ఇంటింటా దివ్వెల వెలుగులు.. ◆ నేడు దీపావళి

భూత్పూర్,అక్టోబరు 30,ప్రభాతవార్త : దీపావళి అంటేనే ఓ రకమైన ఆనంద హేలీ.ఇది చిన్నా,పెద్దా,మహిళలు,బాలికలన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంతో జరిపేదే దీపావళి.వెలుగు జిలుగుల కాంతులు,తారా జువ్వల సవ్వడులు,శుచి,శుభ్రతకు మారుపేరుగా నిలిచి ఇంటికి లక్ష్మీదేవిని సాదరంగా ఆహ్వానించే ముచ్చటైన పండుగ దీపావళి,దీన్నే నరకచతుర్థశి అని కూడా అంటా రు.దీపావళి ప్రతీ ఏటా ఆశ్వీయుజ శుద్ధ చతుర్థశి రాత్రి అమావాస్య రోజున దీపావళి పండుగను హిందూవులు ఎంతో సంబురంగా జరుపుతారు.దీపావళి పండుగ వెనక పురాణగాథలు, ఇతిహాసాలెన్నో ముడిపడి ఉన్నాయి.చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా దీపావళిని పేర్కొంటారు.దీపావళి రోజున లక్ష్మీపూజ ప్రత్యేకంగా నిర్వహిస్తారు.పిల్లలు,పెద్దలు బాణాసంచాలు,క్రాకర్లు,తారాజువ్వలను కాల్చి తమ ఆనందాల్ని వ్యక్తం చేస్తుంటారు. పూర్వం – మిగతా4లో..

సమగ్ర సర్వే పకడ్బంధీగా నిర్వహించాలి

- 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేటర్‌లు, సూపర్‌వైజర్‌లకు మండల స్థాయిలో శిక్షణ
- పర్యవేక్షించిన కలెక్టర్ విజయేంద్రబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 30 ప్రభాతవార్త : జిల్లాలో నవంబర్ 6 నుండి నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, రాజకీయ,కులసర్వే)ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ విజయేంది రబోయి సూచించారు.బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి నియమించిన ఎన్యుమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు ఎంవిఎస్ డిగ్రీ కళాశాలలో, మహబూబ్‌నగర్ రూరల్ మం డలానికి ఎంపిడిఓ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ 150కుటుంబాలను ఎన్యుమరేటర్ బ్లాక్‌గా విభజించి, ఒక్కొక్క బ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించినట్లు, పది బ్లాక్‌లకు ఒక సూపర్ వైజర్‌ను నియమించినట్లు తెలిపారు.అన్నిమండలాల్లో ఎన్యుమరేటర్‌లకు,సూపర్‌వైజర్లకు బుధవారం శిక్షణకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎన్యుమరేటర్ నవంబర్ ఒకటి నుండి 3 వరకు ఇండ్ల జాబితా రూపొందించాలన్నారు. నవంబర్ 6 నుండి 18వరకు సర్వే నిర్వహించాలని ఈ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ, కుల వివరాలు సేకరించాల్సి ఉంటుందనిఅన్నారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సమాజంలో అన్ని వర్గాల అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. సర్వేను ఎన్యుమరేటర్‌లు ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలని చెప్పారు. సర్వే సందర్భంగా అన్ని వివరాలను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్‌డిఓ నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డు ఎడి కిషన్‌రావు, రిసోర్స్ పర్సన్ బాలుయాదవ్ పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన కలెక్టర్ విజయేందిర బోయి

కురుమతిరాయా.. వస్తున్నామయ్యా...!

- అఖిలాండ నాయకుడి బ్రహ్మోత్సవాలకు వేళాయె
- తిరుమలకు పోలిన కురుమతి వెంకన్న రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- 2న కళ్యాణోత్సవం,6న అలంకారోత్సవం 8న ఉద్దాల మహోత్సవం

చిన్నచింతకుంట,అక్టోబరు 30 ప్రభాతవార్త : పాలమూరు పల్లె బిడ్డల ఇల వేల్పు పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు రేపటి నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. కార్తీక శుద్ధ సప్తమి నాడు జరిగే ఉద్దాల వేడుకలో స్వామివారి పాదుకలను తాకి పునీతులయ్యేందుకు భక్తులు పల్లె ప్రాంతాల నుంచి కురుమయ్య వస్తున్నామయ్యా అంటూ సిద్ధమవుతున్నారు.

బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలు...

స్వామివారి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలైన నవంబర్ 2న కళ్యాణ మహోత్సవం, 6న అలంకారోత్సవం, 8న ఉద్దాల మహోత్సవం నిర్వహించేందుకు దేవస్థాన అధికారులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.

బ్రహ్మోత్సవాలలో కార్యక్రమాలు....

స్వామివారి బ్రహ్మోత్సవాలు నెలరోజులపాటు కొనసాగుతాయి.ఈ బ్రహ్మోత్సవాలలో స్వామివారు వివిధ వాహన సేవలలో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు.ఈనెల 31న యాగశాల మండపలంకరణలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.నవంబర్1న ఆవాహిత దేవతపూజలు, హోమాలు నిర్వహిస్తారు. 2న స్వామివారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం మయూర వాహనసేవ. 3న హంస వాహనసేవ, 4న శేషవాహనసేవ, 5న గజవాహనసేవ,6నస్వామివారి అలంకార మహోత్సవం రాత్రికి అశ్వవాహన సేవ,7న హనుమద్వాహన సేవ, 8న బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం, రాత్రికి గరుడ వాహన సేవలు నిర్వహిస్తారు. 18న స్వామివారి అలంకరణ తొలగింపుతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

ఇది ఆలయ చరిత్ర....

ఆకాశరాజు కూతురు పద్మావతి దేవిని శ్రీనివాసుడు వివాహమాడేందుకు తన అన్న గోవిందరాజును భరోసా పెట్టి కుబేరుడుతో – మిగతా4లో..

స్వామివారి ప్రధానాలయం



బిఆర్ఎస్ కృషితోనే వెనక్కి తగ్గిన సర్కార్

- కరెంటు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై ఒత్తిడి తేవడంలో బిఆర్ఎస్ విజయం
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్,అక్టోబరు 30 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు ఛార్జీలు పెంచాలని ప్రతిపాదన తీసుకువస్తే దానిని ఉపసంహరించుకునేలా ఒత్తిడి తెచ్చి విజయం సాధించామని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్దసంబరాలు నిర్వహించారు.విద్యుత్‌చార్జీలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో కెసిఆర్ ఆదేశాలతో కెటిఆర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పెంచకుండా చేయడం జరిగిందన్నారు. పార్టీ ఒత్తిడితోనే వెనక్కి తగ్గారని, ప్రజలపై భారం పడకుండా చేయడం జరిగిందన్నారు. పార్టీ ఒత్తిడితోనే వెనక్కి తగ్గారని, ప్రజలపై భారం పడకుండా చేయడం జరిగిందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు. రైతుల రుణాలు మాఫీ చేయకుండా సాకులు చెప్పి తప్పించుకుంటున్నారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ మాట తప్పారని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వడం లేదు. రైతులు చనిపోతే కనీసం రైతు భీమీ ఇవ్వలేదు, రైతులు చనిపోతే కనీసం రైతు భీమా ఇవ్వలేదని అన్నారు. పేద ప్రజలను పట్టించుకోకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న వారిపై పోలీసులతో బెదిరిస్తున్నారని అన్నారు. బెదిరింపులకు దిగడం సరికాదని చెప్పారు. మా ఓపికను చేతగాని తనంగా తీసుకోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ నర్సింహులు, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, సీనియర్ నాయకులు శివరాజ్, దేవేందర్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, కొండా లక్ష్మయ్య, ఆంజనేయులు, అహ్మదుద్దిన్ పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మక్తల్,అక్టోబరు 30 ప్రభాతవార్త : పట్టణంలో నిర్వహించిన స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో 14 ఏళ్లలోపు విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన అర్చన, లాస్య, 23 ఏళ్లలోపు మహిళా విభాగంలో ఎన్.శ్రీలత ప్రథమస్థానం, కె.నందిని, ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంఎకైనట్లు స్కేటింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, ఎస్సీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ తెలిపారు. వీరు నవంబర్ 4 నుండి 6 వరకు జనగామ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో పాల్గొంటారన్నారు. అలాగే నారాయణపేట జిల్లా నుండి వివిధ విభాగాలలో మొత్తం 44 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, వారికి ఉచితంగా క్రీడా దుస్తులను, హెల్మెట్స్‌ను తన సొంత ఖర్చులతో అందిస్తున్నానని బి.గోపాలం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను బుధవారం గురుకుల పాఠశాల ఆవరణలో శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

మక్తల్,అక్టోబరు 30 ప్రభాతవార్త : మక్తల్ మండలంలోని మంతన్‌గోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన మన ఊరు మనబడి మరమ్మతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించి ఆదుకోవాలని పాఠశాల మాజీ ఎస్ ఎంసి ఛైర్మన్ పాలకృష్ణ కోరారు.ఈమేరకు ఆయన బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఏఓను కలసి వినతి పత్రం అందజేశారు. పనులకు సంబంధించి దాదాపు పదిలక్షలరూపాయల బిల్లు ఏడాదిగా తనకు అంద లేదన్నారు. అలాగే ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన టాయిలెట్స్ నిర్మాణ పనులకు సంబంధించి ఒక లక్ష యాభైవేల బిల్లును తనకు చెల్లించకుండా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ఛైర్మన్ ఫాతిమాబేగం తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయమై తగిన విచారణ జరిపి బిల్లు చెల్లించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా పాఠశాల మరమ్మతులు, అభివృద్ధి కోసం అధిక నిధులను వెచ్చించి పనులను చేపట్టినప్పటికి బిల్లులు ఇవ్వకుండా జాప్యం చేయడం సరికాదని ఆయన వాపోయారు.

పాలకృష్ణ

జాతీయ చేనేత ఐక్యవేదిక

తెలంగాణ రాష్ట్ర కమిటీలో అచ్చంపేట వాసికి చోటు

ఉప్పునుంతల,అక్టోబరు 30 ప్రభాతవార్త : జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీలో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట వాసికి చోటు దక్కింది. అచ్చంపేట పట్టణానికి చెందిన పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతలను రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ చేనేత ఐక్యవేదిక ద్వారా చేనేత కార్మికుల పరిరక్షణ కోసం వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు. తన ఎన్నికకు సహకరించిన చేనేత ఐక్యవేదిక రాష్ట్రఅధ్యక్షులు రాపోలు వీరమోహన్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోటాకిశోర్, పద్మశాలి సంఘం నాయకులకు, మహిళా సంఘం సభ్యులకు ఆమె ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

శకుంతల

కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

అచ్చంపేట డివిజన్ రెవెన్యూ అధికారి మాధవి

ఉప్పునుంతల,అక్టోబరు 30 ప్రభాతవార్త : మండలంలో సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి రాజకీయ కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అచ్చంపేట రెవెన్యూ డివిజన్ అధికారి మాధవి సూచించారు. బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా జరగాలన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను నిర్వహించే విధి విధానాల పట్ల మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఆర్డీఓ వివరించారు. ఈ శిక్షణ శిబిరంలో అచ్చంపేట ఆర్డీఓ మాధవితో పాటు ఎంపిడిఓ మోహన్‌లాల్, తహసిల్దార్ కేశవ్, మండల విద్యాధికారి చంద్రశేఖర్, మండల పంచాయతీ అధికారి నారాయణ, పంచాయతీరాజ్ ఎఇ మహేష్, ఈజిఎస్ ఎపిఒ సుదర్శన్‌గౌడ్, ఐకెపి ఎపిఎం సైదులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, బుక్ కీపర్లు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే శిక్షణలో అవగాహన కలల్పిస్తున్న ఆర్డీఓ మాధవి

బిజెపి బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంతరెడ్డి

అమరచింత అక్టోబరు 30 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి కార్యకర్తలను కోరారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బిజెపి కార్యకర్త 200 సభ్యత్వ నమోదుకు కృషి చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రతి గడపకు తీసుకువెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక ఎన్నికలలో బిజెపి విజయానికి కార్యకర్తలు సైనికుల పని చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మఖ్తల్ నియోజకవర్గం సభ్యత్వం ఇంచార్జి అందే బాబు ,బీజేపీఎం రాష్ట్ర అధికారి ప్రతినిధి మెరుప రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరాల నారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి మరాఠీ అశోక్ కుమార్ ,బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ ,బిజెపి మండల అధ్యక్షులు కురువ హరీష్ ,బిజెపి మండల ఉపాధ్యక్షులు మల్లారెడ్డి ,బిజెపి నాయకులు విజయ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు కుటుంబ సర్వేను పకడ్బందీగా

నిర్వహించాలి : డిపిఓ సురేష్ కుమార్

అమరచింత అక్టోబరు 30 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ, పట్టణాలలో కుటుంబ సర్వేకు వెళ్ళినప్పుడు కుటుంబ సభ్యులకు సంబంధించిన ఆధార్ కార్డు,రేషన్‌కార్డు,రైతు పాసు బుక్కు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలన్నారు.ఎలాంటి తప్పులు లేకుండా సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు నిర్వహించాలని ఆయన కోరారు. అలాగే సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను కుటుంబ సభ్యులను అడిగి వివరాలను పూర్తి చేయాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు తహశీల్దార్ రవికుమార్ , భాస్కర్ సింగ్ ఏపిఎం శ్రీనివాసులు ,ఎంపీఓ నరసింహులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే శిక్షణ లో మాట్లాడుతున్న డిపిఓ సురేష్ కుమార్

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం..

గద్వాల, అక్టోబరు 30 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల సాహితీ సంస్థ కవులు రచయితలు బుధవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన నీలి శ్రీనివాసులుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా విశేషాలు తెలియజేస్తూ ప్రచురితమైన పుస్తకాల గురించి సాహిత్య కార్యక్రమాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు. జోగులాంబ గద్వాల సాహితీకి చెందిన కవులు గ్రంథాలయంతో బాటు జిల్లా సాహితీ సంస్థలకు సహకారం అందించారని కోరారు. సాహితీ కార్యక్రమాలకు తన వంతు కృషి సహకారం ఉంటుందని, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీ సభ్యులు మేడిచర్ల హరినాగ భూషణం, మంగళగిరి శ్రీనివాసులు, మహేశ్, రాజేశ్, గ్రంథపాలకుడు రామాంజనేయులు, సిబ్బంది శ్రీకాంత్ , గోపాల్ పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాసులును సన్మానం చేసిన కవులు సాహితీ వేతలు

నూతన విధి విధానాల ద్వారానే మిల్లర్లకు వరి ధాన్యం సరఫరా

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 30 ప్రభాతవార్త: రైస్ మిల్లర్లు ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖచ్చితంగా బ్యాంక్ గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్‌ను పౌరసరఫరాల కార్పొరేషన్‌కు సమర్పించాల్సి ఉంటుందని అదనపు జిల్లా కలెక్టర్ కే.సీతారామారావు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలుపై నూతన విధి విధానాలపై అవగాహన సమావేశాన్ని మిల్లర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ కే.సీతారామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎం.ఎస్. నెంబరు 27 ద్వారా తీసుకొచ్చిన నూతన విధి విధానాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయాలంటే మిల్లర్లు ఖచ్చితంగా బ్యాంక్ గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్లను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం మిల్లర్లను నాలుగు రకాలుగా విభజించడం జరిగిందని, అందులో గతంలో ఎలాంటి బకాయిలు లేని మిల్లర్లు 10శాతం బ్యాంకు గ్యారెంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ అందించాలన్నారు. 3వ రకం మిల్లర్లు 100 శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీ లేదా 25 శాతం బ్యాంకు గ్యారెంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అలాగే 4వ రకం మిల్లర్లు డిపాల్టర్లుగా ఉన్న వారికి ధాన్యం కేటాయించబడిందని అదనపు కలెక్టర్ తెలియజేశారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ అభ్యర్థన మేరకు మిల్లర్లకు అదనపు మిల్లింగ్ చార్జీలు కూడా అందజేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా కలెక్టర్ కే.సీతారామారావు

సమావేశానికి హజరైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, రైస్ మిల్లర్లు

దొడ్డు రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.30, అలాగే సన్న రకానికి రూ.40ల చొప్పున అదనపు మిల్లింగ్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిల్లర్లకు కేటాయించగా మిగిలిన ధాన్యాన్ని జిల్లాలోని గోదాముల్లో భద్రపర్చడం జరుగుతుందన్నారు. మిల్లర్లు అందరు వరి ధాన్యం కొనుగోలుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా సన్నరకం, దొడ్డు రకం వరి ధాన్యాన్ని దిగుమతులు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే 127 ప్రారంభం చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని వసతులను కల్పించడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు మిల్లర్లు పూర్తి స్థాయిలో జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలను అందించాలని ఆయన సూచించారు. సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందజేసే ప్రక్రియను మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన గడువు నేటితో ముగిసిందని, అందుకు మిల్లర్లు పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌ను వెంటనే అందజేయాలని సూచించారు. సమావేశంలో డీఎం సివిల్ సప్లై రాజేందర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్కును తొలగించి పంచాయతీ భవనం నిర్మిస్తాం

గ్రామ సభలో అధికార పార్టీ నాయకుల హుకుం

ఖిల్లాగణపురం అక్టోబరు 30 ప్రభాతవార్త : పల్లె పార్కును తొలగించి పంచాయతీ భవనం నిర్మిస్తామని అధికార పార్టీ నాయకులు గ్రామ సభలో తీర్మానం చేయాలని పంచాయతీ కార్యదర్శిని హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని మల్కిమియాన్ పల్లి గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఇటీవల గ్రామానికి మహిళా సంఘం భవనంతో పాటు,గ్రామపంచాయతీ భవనం నిర్మించడానికి ప్రభుత్వం నుండి ఆదేశాలు అందాయి. వారం రోజుల క్రితం మండల గిర్దావర్ సర్వేయర్ తో పాటు ఎంపీడీఓ వెంకటాచారి గ్రామంలో ఉన్న సర్వే నంబర్ నాలుగు ప్రభుత్వ భూమిని కొలతలు చేయించారు. దీంట్లో గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు ఇరువురి ఆధీనంలో వెయ్యి గజాలకు పైగా స్థలం ఉంది.మా స్థలాల జోలికి వస్తే ఊరుకొమని అధికార పార్టీ నాయకులు హెచ్చరించడంతో ఎంపీడీఓ తో పాటు సర్వేయర్ చేసేది లేక గ్రామసభను ఏర్పాటు చేసి ప్రజల అభీష్టం మేరకు మంజూరైన ప్రభుత్వ భవనాలకు స్థలం కేటాయిస్తామని వాయిదా వేశారు. బుధవారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. అధికార పార్టీకి చెందిన కొందరు పల్లె పార్కులు మండలంలో ఎక్కడ కూడా గ్రామాల్లో లేవని గతంలో దేవాలయం పక్కన పల్లెపార్కుల ఏర్పాటు చేశారని దానిని తొలగించి అక్కడ పంచాయతీ భవనం ఏర్పాటు చేస్తామని పంచాయతీ సెక్రటరీని అందుకు అనుగుణంగా గ్రామ సభ తీర్మానం చేయాలని ఆదేశించారు. గ్రామానికి చెందిన మెజార్టీ ప్రజలు పల్లె పార్కుకు ఆనుకొని వ్యవసాయం చేస్తున్న అధికార పార్టీకి చెందిన నాయకుల కబ్జాలో ఉన్న స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని ఆ స్థలాలలోనే ప్రభుత్వ భవనాలు నిర్మించాలని, లక్షలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన పల్లె పార్కును తొలగించవద్దని పంచాయతీ సెక్రటరీని కోరారు. ఇటీవల మల్కిమియాన్ పల్లి గ్రామాన్ని రెండు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. వసరం తండా ,సూర్య తండా,దేవ బండా తండాలను కలిపి కొత్తగా వసరం తాండ గ్రామపంచాయతీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు అందాయని నూతన పంచాయతీ ఏర్పాటు అయితే తండాలకు చెందిన వారు.

గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్తులు

ఈ గ్రామ సభల్లో పాల్గొనవచ్చా అని నిలిదీయడంతో పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మళ్లీ గ్రామ సభను ఏర్పాటు చేస్తామని పంచాయతీ కార్యదర్శి తెలపడంతో మళ్లీ గ్రామసభ వాయిదా పడింది. మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా అధికారులు స్పందించి పల్లె పార్కు క్రీడా ప్రాంగణాలను తొలగించకుండా సర్వే నంబర్ 4 లో ఉన్న ఖాళీ స్థలంతో పాటు, గ్రామ కంఠంతో 1000 గజాలకు పైగా ఉన్న ఖాళీ స్థలాలలో పంచాయతీ భవనంతో పాటు మహిళా సంఘం భవనం నిర్మించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు మహిళలు పెద్దలు పాల్గొన్నారు.

మైనర్ బాలిక రాజేశ్వరి మృతిపై నడిగడ్డ

ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదు

ఎంపీ, ఎమ్మెల్యే ను ప్రశ్నించిన రంజిత్ కుమార్

గద్వాల,అక్టోబరు 30 ప్రభాతవార్త: మైనర్ బాలిక రాజేశ్వరి మృతి సంఘటన పట్ల గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, ఎంపి మల్లు రవి , బిజెపి ఎంపీ డీకే అరుణలు ఎందుకు స్పందించడం లేదని, ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించడం లేదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి చైర్మన్ రంజిత్ కుమార్ ప్రశ్నించారు. రాజేశ్వరి మృతి వెనుక అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయని గొంగల్ల రంజిత్ కుమార్ బుధవారం గద్వాల్‌లోని విలేకరులతో అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో జిల్లా చైర్మన్ గొంగల్ల రంజిత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాజేశ్వరి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడితే ఎవరికీ ప్రమాదం పొంచి ఉందొనని, వెంటే ఉండి వెన్నుపోటు పొడిచిన ఆ వ్యక్తి ఎవరని, అతనిని కూడా అరెస్టు చేయాలన్నారు. గద్వాల నుండి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స బెడ్ వరకు వెంటాడని ఆ అనుమానితుడు ఎవరో పోలీసులు విచారణ చేపట్టాలని ఆయన డిమాండు చేశారు. అదే విధంగా ఆ మండలానికి చెందిన తాజా మాజీ జడ్పిటిసి, ఎంపిపిలు, సింగిల్ విండో చైర్మన్ ఇతర ప్రజా ప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని ఆయన నిలదీశారు. అగ్రకుల నాయకులు అడ్రెస్స్ ఎక్కడ ఉందన్నారు. మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డెర రాజేశ్వరి 16 మృతికి కారణమైన బండ్ల రాజశేఖర్ రెడ్డి ని ఎందుకు అరెస్టు చేయడం లేదంటూ మీడియా సమావేశంలో ఆయన పోలీసులను ప్రశ్నించారు. జేబు దొంగలను పట్టుకోవడం లో గల శ్రద్ధ, మైనర్ బాలిక మృతికి కారణమైన వ్యక్తి పై ఎందుకులేదన్నారు. ధనబలం ఉంటే ఒక రకం, పేద బిడ్డలకు మరో రకంగా చూసే ధోరణి పోలీసులలో మారాలన్నారు. మైనర్ బాలిక మృతి సంచలనంగా మారితే ప్రతి పక్షంలో ఉండే మహిళ నాయకురాలు, బిజెపి పార్టీ ఎంపీ, గద్వాల ఎమ్మెల్యే స్పందించకపోవడం శోచనీయమన్నారు, ఫీల్లీలో గల చైల్డ్ ప్రొటక్షన్ పోర్స్ కమిషన్ కు ఫిర్యాదు చేసామని, త్వరలో డిజిపి నీ కలిసి రాజేశ్వరికీ జరిగిన అన్యాయం పై ఫిర్యాదు చేయనున్నట్లు మీడియా ముందు వెల్లడించారు. విలేకరుల సమావేశంలో కన్వీనర్ బుచ్చిబాబు, రంగస్వామి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న గొంగల్ల రంజిత్ కుమార్

సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జాప్ వెస్లీ

అమరచింత అక్టోబరు 30 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సిపిఎం కేంద్ర, రాష్ట్ర వర్గ సభ్యులు, జాన్ వెస్లీ అన్నారు. బుధవారం అమరచింత సిపిఎం మండల మూడవ మహాసభలు ఇండియన్ పెట్రోల్ బంక్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తుందని మతోన్మాద ఆర్థిక సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ సమైక్య వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో ప్రాంతీయ పార్టీలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. దేశంలో కమ్యూనిస్టులు ఐక్యంగా ఉండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ,సిపిఎం సీనియర్ నాయకులు ఎండి మహమ్మద్, సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిఎస్ గోపి,బి వెంకటేష్,అజయ్, ఆర్ ఎస్ రమేష్ ,బుచ్చన్న,ఎస్ రాజు ,శ్యాంసుందర్ ,గోపాల్, బెక్కం విష్ణు,టి రాఘవేంద్ర,నరసింహ ,వెంకటేష్, సిజ్ఞానం ,అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండల సిపిఎం మూడవ మహాసభల్లో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

పదవీ విరమణ ఉద్యోగులకు సహజమే:తహసీల్దార్ వరలక్ష్మీ

వీపనగండ్ల అక్టోబరు 30 ప్రభాతవార్త : పదవి విరమణ అనేది ఉద్యోగులకు సహజమేనని తహశీల్దార్ వరలక్ష్మీ అన్నారు. బుధవారం నాడు తహశీల్దార్ కార్యాలయంలో అటెండర్ విధులు నిర్వహిస్తున్న గుజ్జుల బాలయ్య పదవి విరమణ సందర్భంగా ఆయనకు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి అభిమానులతో పాటు వీపనగండ్ల తహశీల్దార్ వరలక్ష్మీ పాన్‌గల్ తహశీల్దార్ సుభాష్ నాయుడు చిన్నంబావి తహశీల్దార్ హాజరై వారు మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది ఒక అదృష్టంతో భావించవలసినటువంటి అవసరం ఎంతైనా ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగం ద్వారా ఎంతైనా ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు ప్రభుత్వ ఉద్యోగం ద్వారా ప్రజలకు సేవ చేయడం అనేది ఒక గొప్ప వరం లాంటిదని వారు. ఈ సందర్భంగా తెలిపారు.బాలయ్య పదవి విరమణ అనేది ఆయనకు ఒక్కనికి కాదు అని 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఉద్యోగికి ఈ పదవి విరమణ వస్తుంది అని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యోగ బాధ్యతలో ఉన్నప్పుడే ప్రజలకు ఎంత మేరకు సేవ చేశాం అన్నది ముఖ్యము అని వారు అన్నారు. అయితే ఆ కోవలోనే అటెండర్ బాధ్యతల నుండి విరమణ చేస్తున్న బాలయ్య కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉద్యోగస్తులకు ప్రజలకు అసుసంధానంగా పని చేసేవారని ప్రజలయొక్క సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలకు సంబంధించిన ఉద్యోగస్తులకు తెలియజేస్తూ ఎప్పుడు అందుబాటులో ఉండేటటువంటి వ్యక్తి అని వారు కొనియాడారు. ఆ రకంగానే మిగతా రాబోవు తరం ఉద్యోగస్తులు కూడా పనిచేయాలని వారు సూచించారు. సమావేశం అనంతరం ఆయనకు ఆయన భార్య పార్వతమ్మకు సన్మానం చేసి గౌరవించారు.వీపనగండ్ల డిప్యూటీ ఎమ్మార్వో కృష్ణమాచారి ఆర్ఐ, సిబ్బంది సన్మానించారు. అనంతరం హాజరైనటువంటి అభిమానులు ఉద్యోగస్తులు ఆయనకు సన్మానం చేసి గౌరవించారు.



బాలయ్య దంపతులను సన్మానిస్తున్న వీపనగండ్ల పాన్‌గల్ తహసీల్దార్

మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి,అక్టోబరు30 ప్రభాతవార్త:కల్వకుర్తిపట్టణంలోని సుభాషినగర్ కాలనీకి చెందిన అనిశెట్టి వెంకటయ్యసాగర్ ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితిని బీఆర్ఎస్వీ నాయకులు దారమోని గణేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌కు సూచించడంతో స్పందించిన ఆయన ట్రస్ట్ తరుపున ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు.బుధవారం మృతుడి కుటుంబాన్ని ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యులు పరామర్శించి ఆర్థికసహాయం అందించి మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌గౌడ్, అల్లుడు కృష్ణ, రమేష్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

ప్రమాద బాధితుడికి పరామర్శ

గోపాల్‌యాదవ్‌ను పరామర్శిస్తున్న దృశ్యం

వెల్దండ, అక్టోబరు 30 ప్రభాతవార్త:వెల్దండ మండలం గుండాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపాల్‌యాదవ్ మంగళవారం రాత్రి తుమ్మలకుంట సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై ఆమనగల్లులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్,కిసాన్‌సెల్ తాలూకా అధ్యక్షులు పర్వతరెడ్డిలు గోపాల్‌యాదవ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అ

ఘనంగా 68వ ఎస్‌జీఎఫ్ పోటీలు

వెల్దండ, అక్టోబరు 30 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 68వ ఎస్‌జీఎఫ్ అండర్-14 బాల బాలికల ఖోఖో పోటీలను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ ప్రారంభించారు. పోటీల్లో జిల్లాలోని 4 డివిజన్లలోని పాఠశాలల బాల బాలికలు పాల్గొన్నారు. కల్వకుర్తి డివిజన్ బాలికల జట్టు మొదటి స్థానంలో నిలువగా, అచ్చంపేట బాలికల జట్టు 2వ స్థానంలో నిలువగా, బాలుర జట్టు అచ్చంపేట మొదటి స్థానంలో నిలువగా, బాలుర జట్టు విభాగంలో 2వ స్థానంలో కల్వకుర్తి నిలిచింది. విజేతలకు జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరి పాండు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌ల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. పాల్గొన్న క్రీడాకారులకు ప్రొత్సాహక బహుమతులను అందించారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతులనాయక్ బహుమతులకు నగదు ప్రొత్సాహం అందించారు. పాఠశాలఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలోపంతులనాయక్‌ను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు మణి, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

ఏకగ్రీవంగా సగర సంఘం కమిటీల ఎన్నిక

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 30 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో సగర సంఘం ఎన్నికలు అందరి ఆమోదయోగ్యంతో ఏకగ్రీవంగా సహృద్భావ వాతావరణంలో ఎన్నుకుంటున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాసులు సాగర్ తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు మండలంలోని చర్ల తిరుమలాపూర్, తిమ్మాజిపేట మండలంలోని బావాజిపల్లి, గోరటి, తిమ్మాజిపేట, నాగర్‌కర్నూల్ మండలంలోని నల్లవెల్లి, శ్రీపురం, తాడూర్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నుకున్న ఆయా కమిటీలకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిలుక పార్వతయ్య, అతినారపు వెంకటేష్, కొమ్ముల వెంకటయ్య, అతినారపు బంగారయ్య, గుంటి తిరుపతయ్యలతో పాటు కమిటీల సభ్యులు సగర పెద్దలు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన కమిటీలకు నియామక పత్రాలను అందజేస్తున్న దృశ్యం

ప్రజలపై భారం మోపితే సహించం : బిఆర్ఎస్ నాయకులు

మక్తల్ టౌన్,అక్టోబరు 30 ప్రభాత వార్త: రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై ఎలాంటి భారం మోపిన సహించమని ప్రజల తరపున పోరాటం చేస్తామని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పి.నరసింహగౌడ్ బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతులు స్పష్టం చేశారు. బుధ వారం బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా పేల్చి మిఠాయి పంపిణీ చేసి సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 18,500ల కోట్ల కరెంటు ఛార్జీల ను ప్రజలపై భారం మోపాలని ప్రయత్నాన్ని బిఆర్ఎస్ పార్టీ అడ్డుకుం దని తెలిపారు. తమ పార్టీ అడ్డు కోకపోతే సీఎం రేవంత్‌రెడ్డి విద్యుత్ ఛార్జీలు మోత మోగించేవారని అన్నారు. ప్రజాస్వామ్యంలో తన ఇష్టంగా వ్యవహరిస్తూ ప్రజలు తిరగబడతారని విషయం ఈ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని వారు తెలి పారు. కార్యక్రమంలో మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మొగిలప్ప, రాములు, టిఆర్ఎస్ మాగనూరు మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మారుతిగౌడ్, కర్ని సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్ గౌడ్, జుట్లశంకర్, చందాపురంఅశోక్‌కుమార్‌గౌడ్, సైదేశ్, రుద్ర సముద్రం మహమూద్‌భాష, భూత్పూర్ కురువ నర్సింలు, శివారెడ్డి, మిల్లర్ సురేష్, ఈశ్వరి యాదవ్, జుట్ల సాగర్ మనన్, ఎల్లిగండ్ల బాలప్ప, బండారి రవి, బండారు బాలు నరసింహులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అండర్-17 హకీ జట్టుకు విద్యార్థిని ఎంపిక

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 30 ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరు జిల్లా హకీ పోటీల్లో బుధవారం వనపర్తిలో నిర్వహించినటువంటి గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో హకీ సెలక్షన్లలో ఉమ్మడి పాలమూరు జిల్లా జట్టుకు స్థానిక సీఎం ఆర్ 9వ తరగతి విద్యార్థినీ, జీ.శ్రావణి మహబూబ్‌నగర్ జిల్లా జట్టుకు ఎంపికై నవంబర్‌లో నిజామాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి హకీ బాలికల జట్టుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి శ్రావణి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఫౌండర్ సి.భాస్కరరావు, చంద్రకళ, ప్రిన్సిపల్ నర సింహమూర్తి, పాఠశాల యాజమాన్యం ఫసియోద్దిన్, వెంకటేశ్వరరావు, పీఈటీలు ఆనంద్, సత్య నారాయణ, నరేష్, గోపి, ఉపాధ్యాయ బృందంతో ప్రత్యేకంగా విద్యార్థులు అభినందించారు.

కుడి ఎడమ కాల్వకు నీళ్లు ఇవ్వాలని వినతి

కొత్తకోట అక్టోబరు 30 ప్రభాతవార్త: శంకర సముద్రం కుడి ఎడమ కాల్వ నుండి సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ కనిమెట్ట రైతులు తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బుధవారం కొత్తకోట మండల కనిమెట్ట గ్రామ రైతులు శంకర సముద్రం రిజర్వాయర్ పనులు త్వరగతిన పూర్తి చేసి కుడి ఎడమ కాల్వకు సాగునీటిని విడుదల చేయాలనీ కోరారు. నిర్వేన్, పాలెం, రామనంత పురం, కనిమెట్ట గ్రామాల రైతుల పంటలకు సాగునీటిని ఇవ్వాలని కోరారు. సుమారు 85 వేల ఆయకట్టుకు సాగునీరు వస్తుందని శంకర సముద్ర పనులు పూర్తి అయితే నీరు వచ్చే అవకాశం ఉందని అందుకు సబంధించిన పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కోటేశ్వర్ రెడ్డి,గుంత రమణ. నిర్వీన్ మాజీ సర్పంచ్ విశ్వనాథ్, అప్పరాల మాజీ సర్పంచ్ మాసన్న, నరుకుల యాదగిరి, నాగేశ్వర్ రెడ్డి, మంద కన్నయ్య, మధ్వల వెంకటయ్య,ఆకుల శ్రీనివాసులు, వాకిటి రామస్వామి, షాగాపురం ఆలీబాబా, నరుకుల అంజి, వాకిటి మల్లేష్,డోలు కురుమన్న, నర్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

పెబ్బేరు అక్టోబరు 30 ప్రభాతవార్త : పెబ్బేర్ పట్టణానికి చెందిన మోడల్ స్కూల్ విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైనటువంటి వనపర్తి ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ, కోకో క్రీడ పోటీలలో పెబ్బేరు మండలం తరపున జిల్లా స్థాయిలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయికి ఎంపికయ్యారు అండర్ 17 కబడ్డీ విభాగంలో శ్రీకాంత్,శ్రావణి అండర్ 17 కోకో విభాగంలో శివ ఎంపికయ్యారు. వీరిని పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ నరేష్,వైస్ ప్రిన్సిపల్ చిన్న గోపాల్, ఫిసికల్ డైరెక్టర్ కమలాకర్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

తూతూ మంత్రంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమం

అడ్డాకుల,అక్టోబరు 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామంలో బుధవారం నాడు సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. కుల వివక్షత అంటరానితనంపై ముందుగా గ్రామాలలో చాటింపు వేయించాలి మండల తహసిల్దార్ మండల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పాల్గొని దళితవాడలో గ్రామసభ నిర్వహించాలి కానీ నెలకు ఒకసారి జరిగే సివిల్ రైస్‌డేలో అధికారులు పాల్గొనలేదు. దళితుల పట్ల వివక్షత పాటిస్తున్నారని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మునగాల బాలరాజ్ అన్నారు. గ్రామసభ రోజు గ్రామంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు దళితులు ఏ విధంగా వివక్షతకు గురవుతున్నారు. సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలు చూపి దళితులకు అండగా నిలవాలని కానీ అధికారులు పట్టించుకోకపోతే దళితుల సమస్యలు ఎవరు పరిష్కారం చేస్తారు? జిల్లా ఉన్నతాధికారులు సోషల్ వెల్ఫేర్ అధికారులు సివిల్ రైట్స్ డేలో పాల్గొనకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మునగల బాలరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల రెవెన్యూఇన్స్ పెక్టర్ సహాత్ ఇసాన్, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్, కానిస్టేబుల్ శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షులు కాశీం, కెవిపిఎస్ సంఘ సభ్యులు శేఖర్, దయాకర్, ఆంజనేయులు, వై.రాములు, కోటయ్య, దయానంద, నగేష్, కేశవులు, మొగులయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

క్రీడల ద్వారానే ఉజ్వల భవిష్యత్తు

వెల్దండ, అక్టోబరు 30 ప్రభాతవార్త: క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు సిద్దిస్తుందని, క్రీడాకారులు తమకు నచ్చిన క్రీడారంగంలో రాణించి ఉన్నతంగా ఎదగాలని సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ సహకారంతో ఏర్పాటు చేసిన వాలీబాల్ ప్రీమియర్ లీగ్ పోటీలను సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడలు ధైహదారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, పోటీల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు.క్రీడలతో స్నేహ బంధాలు పెంపొందుతాయన్నారు.కార్యక్రమంలో ఎండీ.హమీద్,రషీద్,కిష్టాలు, చంద్రశేఖర్, ఎర్ర శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

జన గణన కుటుంబ ఇంటింటి సర్వేపై శిక్షణ

వీపనగండ్ల అక్టోబరు 30 ప్రభాతవార్త: జన గణన ఇంటింటా కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నాడు ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఐకెసి సిబ్బంది అంగన్వాడీ వెలుగు అధికారులతో ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప ఎంఎం డీఓ శ్రీనివాసరావు తహశీల్దార్ వరలక్ష్మీ పాల్గొని తగు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం జన గణన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతి వ్యక్తుల యొక్క ఇంటింటి సర్వే కార్యక్రమంలో కుటుంబ సర్వేను తప్పులు లేకుండా నిర్వహించాలని వారు సిబ్బందికి సూచించారు. అంతేకాక ఇంటింటి సర్వేలో ప్రతి ఇంటిలోని సభ్యులను గుర్తించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన సర్వే పారం ఏదైతే ఉన్నదో దాన్ని జవాబులను అన్నింటిని పూజించాలని వారు శిక్షణ కార్యక్రమంలో సూచించారు. ఈ శిక్షణ అనంతరం ప్రభుత్వం సర్వే డేట్ లను ప్రకటిస్తుందని అప్పుడు గ్రామాలలోకి వెళ్లి వారంలో ఉన్న అంశాలను జోడించి తప్పులు లేకుండా సర్వే కరెక్ట్‌గా నిర్వారించాలని వారు సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడు ఏపిఎం బిచ్చన్న ఏపీఓ శేఖర్ గౌడ్ హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెలుగు అధికారి

జీఓ 60 ప్రకారం ఆర్వీలకు 26 వేలు ఇవ్వాలి

కొత్తకోట అక్టోబరు 30 ప్రభాతవార్త: జీఓ నెంబర్ 60 ప్రకారం ఆర్వీలందరికీ నెలకు 26 వేలు కనీస వేతనము అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. బుధవారం కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ పి సుకేశినికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్వీలు చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులకు గురవుతున్నారని పని మాత్రం అధికంగా ఉన్న వేతనాలు మాత్రం చాలా తక్కువ ఇస్తున్నారని చెప్పారు. రోజువారిగా నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ఏమి కొనేటట్టు లేదు ఏమి తినేటట్టు లేదు అన్న చందంగా ఉందని పేర్కొన్నారు. పిఎఫ్ ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించక పోవడం యూనిఫామ్‌లు కూడా ఇవ్వకపోవడం మరి దారుణమని చెప్పారు.ప్రభుత్వము ఆర్వీలను గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఆర్వీల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ ఒకటవ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఉంటుందని ఆర్వీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి లావణ్య, జగదీశ్వర్ రెడ్డి, జలజ, యాస్మిన్, ఖాతాన్, పద్మ, స్వప్న,లక్ష్మీ, సౌజన్య, సోనీ, సుజాత,అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

లింగాల,అక్టోబరు30 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేను ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని తహసిల్దార్ పాండు, ఎంపిడిఓ ఆంజనేయులు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వే సిబ్బందికి సర్వేకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పాండు మాట్లాడుతూ నవంబర్ 6నుంచి నిర్వహించే సర్వేలో అనుసరించాల్సిన అంశాల వారికి అవగాహన కల్పించారు. సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ,కులం సర్వే, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తదితర అంశాలను ఏ విధంగా సేకరించాలనే అంశాలపై వివరించారు. మండలంలో దాదాపుగా 10 వేల ఇండ్లు ఉన్నట్లు ఆయా గ్రామాల్లో ఇండ్లను బట్టి సర్వే సిబ్బందికి ఏర్పాటు చేయడం జరిగిందని, సర్వే చేసిన ప్రతి ఇంటికి స్టిక్కర్లను అతికించాల్సి ఉంటుందని తెలిపారు. సర్వే సిబ్బందికి సర్వేకు సంబంధించిన వస్తు సామాగ్రి ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిఓ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి, ఎన్యుమరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ పాండు

పదవి విరమణ పొందిన వారికి సన్మానం

పదవి విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్,అక్టోబరు 30 ప్రభాతవార్త: జిల్లా పోలీసు శాఖలో 40 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయమని అదనపు ఎస్పీ రియాజ్ హుక్‌హక్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మ్డ్ రిజర్వు పోలీసు విభాగాలలో పని చేస్తున్న బి.నిరంజన్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ నిరంజన్‌ను ఘనంగా సత్కరించారు. రిటైర్మెంట్ తర్వాత వచ్చే బెనిఫిట్స్ త్వరగా అందేలా చేయాలని డిపిఓ స్టాఫ్‌కు సూచించారు. నీకు ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా మమ్మల్ని సంప్రదించాలని నిరంజన్‌కు , వారి కుటుంబ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్సై శివశంకర్, పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, ఆర్మ్డు, రిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

గ్రామాలలో పటిష్టంగా ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలి

సమావేశంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

తెల్కపల్లి,అక్టోబరు 30 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గ్రామాలలో సంబంధిత అధికారులు సిబ్బంది పటిష్టంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి రామ్‌లాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల సమావేశ హాలులో ఎన్యుమరేటర్లకు, సూపర్‌వైజర్లకు సమావేశాన్ని నిర్వహించి సర్వే చేసే విధానంపై అంశాల వారిగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, తహసిల్దార్ జాకీర్ అలీ, ఎంపిఓ వెంకటయ్య, ఏఓ నర్మద, ఎపిఓ మల్లేష్, ఎపిఎం నిరంజన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు, సంబంధిత ఎన్యుమరేషన్ సిబ్బంది, ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

తెల్కపల్లి,అక్టోబరు 30 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన సెర్ప్ ఉద్యోగి సిసి నిర్మల ఇటీవల గుండుపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో బుధవారం బాధిత కుటుంబాన్ని సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 75 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరితో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.నిరంజన్, తెల్కపల్లి ఏపిఎంలు నిరంజన్, చంద్రయ్య,వంగూరుశ్రీనివాసులు,ఈశ్వర్,సిసిలు ప్రభాకర్, రామస్వామి, శంకర్, నిరంజన్, సునిల్‌రెడ్డి, ఎమ్మెస్సీ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు

మక్తల్,అక్టోబరు30 ప్రభాతవార్త : మండలంలోని జక్లేర్‌లో బుధవారం బిజెపి సభ్యత్వ నమోదు జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య ఆధ్వర్యంలో పోలింగ్ బూతుల వారిగా ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో 200 సభ్యత్వాలకు తగ్గకుండా నమోదు చేయించాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో తాలూకా కన్వీనర్ కర్ని స్వామి, మండల అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, నాయకులు శ్రీకాంత్, సత్య శ్రీనివాస్, లక్ష్మి నర్సింహ, మోహన్‌గౌడ్, రంగారెడ్డి, తిరుపతి,రామలింగం, ఓంప్రకాష్, అంజి, లక్ష్మణ్, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయునికి ఘన స్వాగతం

పెబ్బేరు అక్టోబరు 30 ప్రభాతవార్త : పెబ్బేరు మున్సిపల్ పరిధిలో మండల పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు ఎండి రహమత్ షరీఫ్ నూతనంగా జాయినింగ్ అయ్యారు. అలాగే పదవి విరమణ చెందిన ఎండి మైనుద్దీన్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్, ఉర్దూ పాఠశాలప్రధానోపాధ్యాయుడు ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయునీ నసీరుణ్ణిస్తా బేగం,ఉపాధ్యాయులు జరీనా యస్మీన్,నజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

తాను మరణించి మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపి..

జిట్టెం శ్రీనివాస్ (ఫైల్)

మక్తల్,అక్టోబరు 30 ప్రభాతవార్త: తాను మరణించి మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపడం ద్వారా చిరస్మరణీయంగా మిగిలారు. మండలంలోని అంకెన్‌పల్లి గ్రామానికి చెందిన జిట్టెం శ్రీనివాస్ (40) శ్రీనివాస్ ఇటీవల జిల్లా కేంద్రమైన నారాయణపేటకు వెళ్లి వస్తూ ఉట్కూర్ మండలం తిప్రాస్‌పల్లి వద్ద ప్రమాదవశాత్తుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలయ్యాడు. కుటుంబ సభ్యులు, మిత్రులు సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, గత మూడు రోజులుగా కోమాలో ఉండి బుధవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. శ్రీనివాస్ బ్రెయిన్ డెడ్ అయినట్లు అక్కడి వైద్యులు ప్రకటించడంతో కుటుంబ సభ్యులు అవయవ దానానికి ఒప్పుకున్నారు. దీంతో శ్రీనివాస్ శరీరంలోని గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, లివర్‌లను జీవన్‌దాన్ స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. అనంతరం శ్రీనివవాస్ మృతదేహానికి స్వగ్రామం అంకెన్‌పల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు.శ్రీనివాస్‌కు భార్య కళమ్మతో పాటు 8 ఏళ్లలోపు కుమారుడు, కూతురు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన కొత్తకోట ఐటిఐ విద్యార్థి

కొత్తకోట అక్టోబరు30 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణంలోని మినీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా అండర్ 17 అండర్ 19 వూషూ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులు నవంబర్ 2వ తేదీన మహబూబ్‌బాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొంటారు. ఈ పోటీలలో మన వనపర్తి జిల్లా నుండి కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే ఎకాడమీకి చెందిన విద్యార్థు పాల్గొని ప్రథమ స్థానం సాధించారనీ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు.ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థిను ఉమ్మడి జిల్లా సెక్రటరీ శారదా,కొత్తకోట పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఐటిఐ అధ్యాపకులు ఇంచార్జ్ జయప్రకాష్ లు అభినందించారు. పథకం సాధించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ జిహరీష్ యాదవ్, జాఫర్, సాదిక్,ఇంతియాజ్,అంజి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండల సిపిఎం పార్టీ కార్యదర్శిగా జిఎస్ గోపి ఎన్నిక

అమరచింత అక్టోబరు 30 ప్రభాతవార్త : అమరచింత మండల సిపిఎం మూడవ మహాసభలు ముగింపు సందర్భంగా అమరచింత మండల సిపిఎం పార్టీ నూతన కమిటీని ప్రకటించారు. అమరచింత మండల సిపిఎం పార్టీ కార్యదర్శిగా జిఎస్ గోపిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ తెలిపారు. అలాగే సిపిఎం మండల కమిటీ సభ్యులుగా బి వెంకటేష్, ఎస్ అజయ్,ఆర్ ఎం రమేష్,టి రాఘవేంద్ర, బెక్కంవిష్ణు, పిశంకర్, రవినాయక్,మహేష్,నరసింహ , అనంతమ్మ వీరితోపాటు15 మందిని నూతన కమిటీని ఎన్నుకున్నామని వారు తెలిపారు.

భూత్పూర్ ఎంపీడీఓ కార్యాలయంలో సామాజిక సర్వేపై శిక్షణ

భూత్పూర్,అక్టోబరు30,ప్రభాతవార్త: భూత్పూర్ మండలంలోని 18గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో త్వరలో చేపట్టే సామాజిక సర్వేలో భాగంగా బుధవారం ఎంపిడీఓ కార్యాలయంలో 71మంది ఎన్యుమరేటర్లు,ఏడుగురు సూపర్‌వైజర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీడీఓ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ రహమాన్, ఎంపీఓ శ్రీదేవి,ఏఓ మురళిధర్,ఎంఈఓ సంగీత,ఏఈలు రాజేంద్రప్రసాద్,రమేష్,సురేష్,ఏఈ(పీఆర్) స్వామితో పాటు వివిధ శాఖల నుంచి హాజరైన ఎన్యుమరేటర్లు, మున్సిపల్‌శాఖ ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

గద్వాలఅక్టోబరు 30 ప్రభాతవార్త: బిజెపి క్రియాశీల సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. జిల్లాలో మొదటి క్రియాశీల సభ్యత్వంను జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి బూతులో బూతు అధ్యక్షులు ఆపై స్థాయి పదవులు ఉన్న బిజెపి పార్టీ తరపున ఎన్నికలలో పోటీ చేయడానికి కచ్చితంగా 100 మంది సాధారణ సభ

పేద ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి గొప్ప వరం

◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల అక్టోబరు 30 ప్రభాతవార్త: పేద కుటుంబాల వవారికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పెద్ద వరమని ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గట్టు మండల సంబంధించిన వివిధ గ్రామా లకు కళ్యాణి లక్ష్మి/షాదీముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్ర మంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. గట్టు మండ లంలోని వివిధ గ్రామాలకు చెందిన 340 మందికి ఆడపడు చులకు కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకాల కింద 3 కోట్ల 40 లక్షల 5440 రూపాయల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహ న్‌రెడ్డి చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలుతెలిపారు.నన్ను గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్క సారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గతంలో గట్టు మండలం ఎడారి ప్రాంతంగా ఉండేదని, నేను ఎమ్మె ల్యేగా అయిన తర్వాతనే గట్టు మండలంలోని అభివృద్ధి సంక్షేమం చేయడం జరిగిందన్నారు. గతంలో గట్టు మండలం విద్యలో వెనుక బడిన ప్రాంతంగా పిలవబడేది, కానీ ఇప్పుడు గట్టు మండలంలోని అక్షరాస్యత శాతం పెరగడంతో గట్టు మండలంలోని విద్యార్థులు

కళ్యాణలక్ష్మీషాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

వివిధ రంగాలలోని ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం జరిగింద న్నారు. ఇటీవలే 6 మంది గట్టు మండల విద్యార్థు ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం లోని ప్రజలకు నీటి సౌకర్యం, కరెంటు వ్యవసాయం లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారన్నారు. గతంలో మహారాష్ట్ర, కర్ణాటక తమిళనాడు వంటి ప్రాంతాలకు వెళ్లి వారి జీవనాన్ని కొనసాగించే వారు కానీ ఇప్పుడు సరైన నీటి సౌకర్యం, విద్యుత్తు ఉత్పత్తి అయ్యే వ్యవసాయదారులకుసరైన సమయంలో పంటను పండించు కోవడా నికి మంచి గిట్టుబాటు ధరలు రావడానికి అవకాశం కలుగుతుంద న్నారు. ఇతర ప్రాంతాల నుండి కూడా ఇప్పుడు వ్యవసాయ పనుల కు గట్టు మండలంలో అభివృద్ధి చెందుతుందన్నారు. త్వరలో గత ఎత్తిపోతల ప్రాజెక్టు కూడా నిర్మాణము పనులు త్వరగా పూర్తి చేసి గట్టు మండలాన్ని సస్యశ్యామలం అయ్యే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కొందరు కళ్యాణలక్ష్మి చెక్కులు రావు అని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారు. అలాంటివి ఏమి లేవు ప్రతి ఒక్కరు కళ్యా ణలక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలి ప్రతి ఒక్క మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను అందిస్తామని అన్నారు. మహిళలు కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పి చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణరెడ్డి, రమేశ్‌నాయుడు, రామకృష్ణరెడ్డి, వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ కురువ హనుమంతు, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్, మాజజీ ఎంపీపీ విజయ్, వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ బజారి, నాయకులు ఆనంద్ గౌడ్, గద్వాల తిమ్మప్ప, వెంకటన్న గౌడ్, ఆలీ, పుల్లారెడ్డి, గోవిందు, మహేశ్వర్ రెడ్డి, రాముడు, రమేశ్ నాయుడు, సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, షేక్‌రేడి, చిన్న గోవిందు, మేస్త్రి తిమ్మప్ప, వీరేష్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, ప్రవీన్, వీరేష్, తిమ్మప్ప, యువ నాయకులు రామకృష్ణ నాయుడు, సంతోష్, మధుసూదన్‌రెడ్డి, సిద్దు, వీరేష్, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి కొనసాగించాలి

◆ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ◆ సీఎం కప్ నెల రోజులపాటు క్రీడా ఉత్సవాలు

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 30 ప్రభాతవార్త: క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని క్రీడా మైదానంలో జరిగిన 43వ తెలంగాణ జూని యర్ అంతర్ జిల్లా ఖోఖో పోటీలు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత మూడు రోజులుగా జరుగుతున్న 43వ తెలంగాణ జూనియర్ అంతర్ జిల్లా ఖోఖో పోటీల వల్ల ఎంతో మంది క్రీడాకారులు వారి క్రీడా స్ఫూర్తిని చాటారని ఆయన చెప్పారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా మహబూబ్‌నగర్‌ఖోఖో అసోసియేషన్ ఈ పోటీలను నిర్వహిం చిందని వారిని అభినందిస్తున్నానని అన్నారు. రానున్న సీఎం కప్ కోసం ఉత్తమ శిక్షణ ఇప్పించాలని కోచ్‌లను ఆయన కోరారు. అనంతరం ఖోఖోలో గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలు అంద జేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, గ్రంథా లయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్

బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే

యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్,మార్కెట్ కమిటి ఛైర్మన్ బెక్కరి అని త మధుసూదన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, ఖోఖో రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి, జిల్లా ఖోఖో సంఘం సభ్యులు విలియం,కురుమూర్తి, శ్రీనివాస్, బాలరాజు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి..

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కృషి వల్లనే సాధ్యం : మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ కోడుగల్ యాదయ్య

జడ్చర్ల,అక్టోబరు 30 ప్రభాతవార్త : రాష్ట్రంలో రూ. 18,500 కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిపాదనను బిఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటంతోనే ప్రభుత్వం రద్దు చేసుకుందని మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మాజీ మంత్రి డా.సి. లక్ష్మారెడ్డి నివాసంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీమంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పార్టీ పెద్దలు విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈఆర్సీకి విద్యుత్ నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ వలన విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని రద్దు చేస్తున్నట్లు ఈఆర్సీ ఛైర్మన్ రంగారావు, సభ్యులు బండారు కృష్ణయ్య, మనోహర్‌రాజు ఈనెల 28న

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కోడుగల్ యాదయ్య

ప్రకటించారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరంకుశ ధోరణితో ప్రజలపై రూ. 18,500 కోట్ల విద్యుత్ భారాన్ని మోపేందుకు ప్రయత్నించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పిట్టల మురళి, మండ పార్టీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, దనిష్, శంకర్‌నాయక్, నాగిరెడ్డి, కరాటే శ్రీను, పార్వతమ్మ, ప్రదీప్, బాలు సోహెల్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పట్టించుకొని కుమారులపై కేసు నమోదు

వెల్దండ, అక్టోబరు 30 ప్రభాతవార్త: వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామ పంచాయతీలోని అంతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంతిరెడ్డి కళావతమ్మ చంద్రారెడ్డి దంపతులు వయో వృద్ధులు.. .కుమారులు తమ ఆలనపాలన పట్టించుకోవడం లేదని బుధవారం స్థానిక వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... అంతిరెడ్డి కళావతమ్మ చంద్రారెడ్డి దంపతులకు ఇద్దరు కుమారులు అరవింద్‌రెడ్డి, వసంతరెడ్డిలు. ఇరువురికి వివాహాలుజరిగాయి.కొన్ని సంవత్సరాల నుంచివారువారు కుటుంబాలతో కలిసి ఉంటు న్నారు కానీ తల్లిదండ్రులైన మా ఆలనపాలన చూడకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యా దులో పేర్కొన్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల పేరిట ఉన్న వ్యవసాయ పొలాన్ని కూడా వారి పేరిట రిజిస్ట్రేషన్ చేసుకొని మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేయడంతో అంతిరెడ్డి కళావతమ్మ చంద్రారెడ్డిదంపతుల ఫిర్యాదు మేరకువారికుమారులపై కేసునమోదుచేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

జాయింట్ కలెక్టర్‌కు ఘన సన్మానం

కొత్తకోట అక్టోబరు 30 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్, అదనపు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓల బదిలీల ప్రక్రియలో భాగంగా వనపర్తి జిల్లా జాయిం ట్ కలెక్టర్ గా ఇది వరకు విధులు నిర్వర్తించిన నాగేష్ బదిలీ అయిన విషయం అందరికి తెలిసిందే ఆ స్థానంలో వనపర్తి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీపై వచ్చిన వెంకటేశ్వర్లను బుధవారం తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్ అసోసియేషన్ సెక్రటరీ విశ్వనాధం వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. వనపర్తి జిల్లా కలెక్టరెట్‌లోని ఆయన ఛాంబర్లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న జాయింట్ కలెక్టర్ వెంకటే శ్వర్లు శాలువవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తి జిల్లాలో మీ సేవలు సామాన్య ప్రజలకు మెరుగుపడే విధంగా ఉండాలని ఆకాంక్షించారు.

జాయింట్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న వెంకటరమణ

మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి: జిల్లా స్థాయి సమీక్షలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 30 ప్రభాతవార్త : జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్‌రావు ఆదేశిం చారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నియంత్రణ అవగాహనపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ నియంత్రణ కమిటీలు ఏర్పాటుచేసి అవగాహన కలిగించాలని అన్నారు. పాన్ షాపులలో, పోలేపల్లి సెజ్ వద్ద గట్టినిఘాఉంచాలని అన్నారు.సమావేశంలో డిఎస్పి, డిసిఆర్ బి. రమణా రెడ్డి, మహి ళా,శిశు సంక్షేమశాఖ అధికారిజరినా,విద్యాశాఖ అధికారులు,కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

బిసిలపై కక్ష సాధింపు తగదు

■ బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌సాగర్

మహబూబ్‌నగర్,అక్టోబరు 30 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లో బిసిలపై జరుగుతున్న కక్ష సాధింపు చర్యలను ఆపాలని, గత ప్రభుత్వంలో జరిగిన విధంగా ఈ ప్రభుత్వంలో కూడా ప్రభు త్వాన్ని సామాజిక మాధ్యమాల్లో విమర్శిస్తే తట్టుకోలేని పరిస్థితిలో నాయకులు ఉన్నారా అని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో ఖండించారు. గత ప్రభు త్వంలో ఇటువంటి ఎన్నో సంఘటనలు జరిగినా తాము అధికారంలోకి వస్తే ప్రశాంత పాలమూరు స్వేచ్ఛాయుత పాలమూరు అనే నినాదంతో గత ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చి ఇప్పుడు మరిచినట్లు ఉందని బిసి సమాజ్ భావిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ఉంటేనే ప్రశ్నించడం కాబట్టి నిన్న పాలమూరులో వర్ధ భాస్కర్ ముదిరాజ్ అనే నాయకుడిపై సామాజిక మాధ్యమంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నాడనే నెపంతోనే పోలీసులు బైండో వర్ చేసి ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని, భవిష్యత్తులో ఏబిసి నాయకులపై ఇబ్బందులకు గురి చేసిన బిసి సమాజ్ చూస్తూ ఊరుకోదని ప్రశ్నస్తుందన్నారు.

మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

■ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి

గద్వాల అక్టోబరు 30 ప్రభాతవార్త: ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన రాజేశ్వరి కుటుంబ సభ్య లను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డికే స్నిగ్ధా రెడ్డి బుధవారం పరామర్శించారు. మల్దకల్ మండలం బిజ్వారం గ్రామం లో ఇటీవల మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు.అనంతరం మైనర్ బాలిక మృతికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్వ ర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, రెడ్డప్ప తదితరులు ఉన్నారు.

ఆనందాల హేలీ..దీపావళి

మొదటి పేజీ తరువాయి భాగం..

నరకాసురుడను రాక్షసుడు దేవతలను,మానవుల్ని హింసించేవాడు.నరకాసురుడు మరెవడోకాడు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు-భూదేవికి నిశిద్ధకాలంలో జన్మించినవాడు. నరకాసురుని కాపాడాలని తల్లి భూదేవి శ్రీమహావిష్ణువును వేడుకోగా,దేవతలు,గంధర్వులు,యక్ష,కిన్నరులచే మరణంఉండదని, కేవలం అతనికి జన్మనిచ్చిన తల్లిచేతనే మరణ ముంటుందని అభయమిస్తాడట.విష్ణువిచ్చిన వరం తో నరకాసురుడు విర్ర వీగుతూ క్రూర కృత్యా లతో దేవతలను హింసించేవాడని, అందుకు దేవతలంతా భగవంతుడైన శ్రీమహావిష్ణువును వేడుకొనగా,నరకునికి ద్వాపరయుగంలో మరణం తప్పదని,దేవతల్ని రక్షించేందుకు అతడిని సంహరిస్తానని అభయమిస్తాడట.యుగం మారి ద్వాపం యుగం వచ్చింది.ద్వాపరయుగంలో శ్రీమహావిష్ణువు కృష్ణావతారంలో శ్రీకృష్ణునిగా అవతారమె త్తాడు.భూదేవి శ్రీకృష్ణని భార్య సత్యభామగా మారింది.ద్వాపర యుగంలో నరకాసురుని హింసా యుత చర్యలు ఎక్కువ కాగా దేవతలంతా భగవంతుడైన శ్రీకృష్ణపరమాత్మతో మొరపెట్టుకొగా, శ్రీకృష్ణుడు నరకునిపై యుద్ధానికి తన భార్య సత్యభామను వెంటతీసుకుని వెళ్తాడట.ఎన్ని అస్త్రాలు ప్రయోగించినప్పటికి శ్రీకృష్ణుని చేతిలో నరకుడు హతం కాకుండా యుద్ధం చేస్తాడట.అప్పుడు కృత యుగంలో తాను ఇచ్చిన అభయం గుర్తుకొచ్చి యుద్ధంలోమూర్ఛ వచ్చినట్లు రథం నుంచి కింద పడిపోతాడట శ్రీకృష్ణుడు.తన భర్త నరకాసురుని యుద్ధం వల్ల మూర్చిల్లాడని తలచి వెంటనే అంబుల పొద నుంచి తన కుమారుడని తెలియన నరకుని హతమారుస్తుందట సత్యభామ. నరకుని పీడ వదిలిందని దేవతలు,.మానవులు ఎంతో సంభ్ర మాశ్చర్యంతో ఇళ్ల లొగిళ్లలో దీపాలు వెలిగించి ఆనందాలతో బాణాసంచాలు కాల్చి తమ సంతోషాల్ని వ్యక్యం చేశారట. నాటి నుంచి నేటి వరకు ప్రతీ ఏటా ఆశ్వీయుజ కృష్ణపక్ష శుద్ధ చతుర్థశిని నరకచతుర్థశిగా భావిస్తూ దీపాల వరుసతో దీపావళిని జరుపు తారు.ఇక దీపావళి జరిపేందుకు మరొక కారణం లేకపోలేదు..త్రేతా యుగంలో శ్రీరాముడు పద్నాగేళ్లు అరణ్యవాసం ముగించు కుని, రాముని సతీమణి సీతాదేవిని చెరబట్టిన రాక్షసుడైన రావణుని సంవరించి సీతాదేవి,లక్ష్మణులతో అయోధ్యకు తిరిగిరాగా, అమా వాస్య కావడంతో అయోధ్యంతా చీకటి మయంగా ఉందట.శ్రీరాముడు అయోధ్యకు వస్తున్నాడని తెలిసి అయోధ్యవాసులు ఆనందాలతో తమ ఇళ్లల్లో దీపాలు వెలిగించి ఆనందాలతో శ్రీరాము,సీతా లక్ష్మణులకు ఘనంగా స్వాగతం పలుకుతారట.పాండవులు తమ అజ్ఞాతవాసాన్ని ముగించుకుని దీపావళి రోజునే హస్తినకు చేరుకున్న శుభ సందర్భంగా హస్తిన ప్రజలు ఆనందంతో దీపావళి వెలిగించి ఆనందం వ్యక్తం చేశారట.రాక్షస రాజైన బలిచక్రవర్తిని విష్ణుమూర్తి అవతారంలో ఒకటైన వామనుడు బలిచక్రవర్తిని పాతాళానికి తొక్కిన రోజు కూడా ఇదేనని చెబుతారు.కేరళలో ఇదే రోజును బలిఅమావాస్యగా జరుపుతారు.విక్రమార్కుడు ఈ రోజునే తన రాజ్యానికి పట్టాభిషిక్తుడ య్యాడని పేర్కొంటారు.శాలివాహనుడు యుద్ధంలో జయించి ఆంధ్రసామ్రాజ్యాన్ని స్థాపించా డట.ఇలా దీపావళి పండుగ పలు సందర్భాలు,పురాణాలతో ముడిపడి ఉన్న దీపావళి పండుగ ఎంతో విశిష్టత సంతరించుకుందని చెప్పకతప్పదు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ఆవేదన

మాగనూరు,అక్టోబరు 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొల్చూర్ గ్రామంలో బుధవారం పంచాయతీ ఆవరణలో రైతులంతా తమ వడ్లను పండించి కోతకోసి, అరకేసి కుప్పలుగా పోసి 30 రోజులు గడుస్తున్నా ఐకెపి సెంటర్‌లో ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు వచ్చి చూసిన దాఖలాలు లేవన్నారు. రైతులందరు ఏకమై వడ్ల కుప్పల దగ్గరే అగ్రిక్చర్ శాఖ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ వాళ్ల గోడును వినిపిం చుకున్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో ఆగమైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిం దిగా రైతులు కోరారు. ప్రజలకోసం ప్రభుత్వం అన్న సంగతి అగ్రిక్చర్ వారు మరిచి పోయినట్లు న్నారన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు వేడుకుంటు న్నారు. కార్యక్రమంలో పోతుల రఘు, దిన్నె కిష్టప్ప, బుర్ర కృష్ణయ్య ఈడిగి కృష్ణయ్య, కాపు లింగరెడ్డి, యాపిల్‌దిన్నె అంజప్ప,బంగి శివలింగం, పండ్ల నరసింహ, మహేష్, పూజారి అంజప్ప,బంగి సాయప్ప,గణేష్,అయ్యప్ప,యాపల్‌దిన్నె రాజు,గొల్లశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ పట్టివేత : కేసు నమోదు

ఇటిక్యాల,అక్టోబరు 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో బుధవారం భూపాలపల్లి జిల్లా నుండి గద్వాలకు వెళ్తున్న ఇసుక లారీని పట్టుకుని ధృవపత్రాలు పరిశీలించగా పరిమితికి మించడంతో జరిమానా కోసం జిల్లా మైనింగ్ అధికారికి అప్పగించినట్లు ఇటిక్యాల పోలీసులు తెలిపారు. అదేవిదంగా బీచుపల్లి నుండి ఎర్రవల్లికి అక్రమంగా అనుమతులు లేకుండా తరలిస్తుండగా ఇసుక ట్రాక్టర్‌ను కూడా పట్టుకున్నట్లు మన్సూర్‌భాష, కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు ఏఎస్సై సుధాకర్ కేసు నమోదు చేశారు.

సమగ్రంగా ఇంటింటి సర్వేను నిర్వహించాలి

బిజినేపల్లి,అక్టోబరు 30 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియలో సమగ్రంగా ఇంటింటి సర్వేను నిర్వహించడానికి ఎన్యుమరేటర్లు ఖచ్చితమైన శిక్షణను పొంది ఉండాలని మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి తెలిపారు. బుధవారం సర్వే నిర్వహణపై ఎన్యుమరేటర్లు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వే చేపట్టబోతున్న సందర్భంగా సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్లు శిక్షణ పొంది నిష్ణాతులుకావాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ కథలప్ప,వ్యవసాయ అధికారినీతిరెడ్డి, ఎంపిఓ నరసిం హులు,రెవెన్యూ ఆర్ఐబాలరాజ్,ఆయాశాఖలసిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల సమయానికి బస్సు నడపాలని విద్యార్థుల రాస్తారోకో

పాన్‌గల్ అక్టోబరు 30 ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్లాయ పల్లి గ్రామానికి విద్యార్థులకు పాఠశాల కళాశాల సమయానికి బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు బుధవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బస్సు సమయానికి రాకపోవడంతో సమయానికి పాఠశాలకు కళాశాలకు వెళ్లలేక చదువుకుదురమయ్యే పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా పాతవేలల్లోనే సమయానికి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆర్టీసీ డిపోను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలు పెంచాలి

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్య లక్ష్మి

బిజినేపల్లి,అక్టోబరు 30 ప్రభాతవార్త : జిల్లా వైద్యా రోగ్య శాఖ అధికారి డా.స్వరాజ్యలక్ష్మి బుధ వారం బిజినేపల్లి, పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య సేవల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ బిజినేపల్లి, పాలెం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు పెంచాలని, ప్రతి గర్భిణీకి ప్రసవ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని వ్యాక్సిన్ డ్యూ లిస్టులో ఉన్న ప్రతి ఒక్క చిన్నారిని వాక్సిన్ సెంటర్‌కు తీసుకొచ్చి వాక్సిన్ వేయించాలని సూచించారు. వాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యూవిన్ ఆన్‌లైన్‌లో పోర్టల్‌లో నమోదు చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. వైద్య సేవలు అందించడంలో ఏ విధమైన నిర్లక్ష్యం వహించిన శాఖా పరమైన చర్యలు తప్పవని సూచించారు. కార్యక్రమంలో బిజినేపల్లి వైద్యాధికారి శివ, పాలెం వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. స్వరాజ్యలక్ష్మి

జాతర ఏర్పాట్లపై అలసత్వం వద్దు

జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

చిన్నచింతకుంట,అక్టోబరు 30 ప్రభాతవార్త: నవంబర్ 2 నుండి ప్రారంభం కానున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మో త్సవాల ఏర్పాట్లపై అధికారులు అలసత్వం వద్దని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి తెలిపారు. బుధవారం జాతర మైదానంలో వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సాధించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. జాత రకు వచ్చే భక్తులకు అంటూ రోగాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతరలో ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు తరలి వచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందులు, పారిశుద్ధ్య లోపం తలెత్తకుండా గ్రామ పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. కొండ దిగువన బారికేడ్లను ఏర్పాటు చేసి క్యూలైన్లలో భక్తులు వెళ్లేలా చూడాలన్నారు. విద్యుత్ అంత రాయం కలగకుండా ఎప్పటికప్పుడు ఆ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. శాంతి భద్రతలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భక్తులు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సిసి కెమెరాలతో పర్యవేక్షించాలన్నారు. ఈసారి జాతరలో 100కు పైగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయను న్నట్లు అడిషనల్ ఎస్పీ రాములు కలెక్టర్‌కు తెలిపారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బ్రహ్మోత్సవాలను విజయ వంతం చేద్దామన్నారు. అనంతరం జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారుల నుంచి వివరణ కోరారు. అక్కడి నుంచి నేరుగా అన్నదానసత్రాన్ని మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీ లించారు.జాతర మైదానంలో కాలినడకన ఏర్పాట్లను పరిశీల స్తూ స్వామివారి కోనేరు వద్దకు చేరుకుని అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పాత కోనేరు నుండి స్వామివారి కొండపైకి చేరుకుని అక్కడ నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిష్క